PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

బుధవారం
WEDNESDAY
17.09.2025

కరీంనగర్
KARIMNAGAR
పేజీలు : 4
pages : 4
సంపుటి :1 || సంచిక :15 || ధర : 4.00

ఏకాదశి

బుధవారం, సూర్యోదయం: 5-45, సూర్యాస్తమయం: 6-44. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత రుతువు వైశాఖ మాసం కృష్ణ పక్షం తిథి: ఏకాదశి రాత్రి 12-36 వరకు. నక్షత్రం: విశాఖ ఉదయం 9-09 వరకు, తదుపరి అనురాధ, వర్జ్యం: పగలు 1-34 నుంచి పగలు 3-20 వరకు, రాహుకాలం: పగలు 3-25 నుంచి సాయంత్రం 5-02 వరకు.దుర్ముహూర్తం: ఉదయం 8-20 నుంచి ఉదయం 9-12 వరకు, పునర్ దుర్ముహూర్తం: రాత్రి 11-05 నుంచి రాత్రి 11-50 వరకు.అమృతకాలం: రాత్రి 12-14 నుంచి రాత్రి 2-01 వరకు.

CIRCULATED AT: WARANGAL, HYDERABAD, KARIMNAGAR, KHAMMAM, NALGONDA ADILABAD, NIZAMABAD, RANGAREDDY, MAHABUBNAGAR, MEDAK

WWW.MEKARTHI DINAPATRIKA.COM

## ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై

# భట్టి విక్రమార్క సంచలన వ్యాఖ్యలు

**మేకార్తి దినపత్రిక హైదరాబాద్:**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ప్రైవేటు కాలేజీలతో ప్రభుత్వం జరిపిన చర్చలు సఫలం అయిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు.. హామీ ఇచ్చిన ప్రకారం రూ.1200 కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు. ఈ వారంలో రూ. 600 కోట్లు, దీపావళికి మరో రూ. 600 కోట్లు విడుదల చేస్తామని ఆయన తెలిపారు.

గత బీఆర్ఎస్ దశాబ్ద పాలనలో ఫీజు రీయింబర్స్‌మెంట్ వ్యవస్థను చిన్నాభిన్నం చేసిందని భట్టి విక్రమార్క ఆరోపించారు. బీఆర్ఎస్ రీయింబర్స్‌మెంట్ ఫీజులు చెల్లించకుండా ఆ భారాన్ని తమ మీద మోపిందని విమర్శించారు. గత ప్రభుత్వం విచ్ఛిన్నం చేసిన వ్యవస్థల్ని తాము సరి చేసుకుంటూ వెళ్తున్నామని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని కాలేజీ యాజమాన్యాలతో మాట్లాడినట్లు గుర్తు చేశారు. ప్రభుత్వానికి భారమైన రూ. 1200 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించేందుకు నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు. ప్రైవేటు కాలేజీ యాజమాన్యాలతో చర్చలు సఫలం అయినట్లు గుర్తు చేశారు. కాలేజీ యాజమాన్యాలు సానుకూలంగా స్పందించి బంద్ విరమణకు అంగీకరించాయని భట్టి విక్రమార్క వెల్లడించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలన్న డిమాండ్‌తో ఉన్నత విద్యాసంస్థల సంఘాల సమాఖ్య(ఫాతీ) అన్ని కాలేజీలను నిరవధికంగా బంద్ చేస్తామని ప్రకటించిన సంగతి తెలిసిందే. సమస్య తీవ్రత



నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటు కాలేజీ యాజమాన్యాలతో చర్చలు జరిపింది. ఈ నేపథ్యంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదలకు సీఎం రేవంత్ రెడ్డి ఓకే చెప్పిడంతో కథ సుఖాంతం అయ్యింది.

## రైతుల సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తాం



**మేకార్తి దినపత్రిక ,హైదరాబాద్:**

సంగారెడ్డి నియోజకవర్గం కొండాపూర్ మండలం గ్రామాల రైతులు మాజీ మంత్రి హరీశ్‌రావును సోమవారం కలిసి పలు సమస్యలను విన్నవించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ రైతులు భూములు కోల్పోకుండా అలైన్‌మెంట్‌లో మార్పులు చేసే విధంగా తమ పక్షాన ప్రభుత్వాన్ని నిలదీస్తానని అన్నారు. రీజనల్ రింగ్ రోడ్డు (ట్రిపుల్ ఆర్) ప్రాజెక్టు అలైన్‌మెంట్ కాంగ్రెస్ ప్రభుత్వం ఇష్టారీతిగా మారుస్తూ పేద రైతుల పొట్ట కొడుతున్నారని హరీశ్‌రావు ఆరోపించారు అలైన్‌మెంట్ మార్పుతో పేద బడుగు బలహీనవర్గాలకు చెందిన రైతులే తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. ఆర్ఆంనుండి ట్రిబుల్ ఆర్ వరకు 40 కి.మీ దూరం ఉండవలసి ఉండగా 23 కి.మీ దూరంలో ట్రిబుల్ ఆర్‌ను ప్రభుత్వం చేపట్టిందని, సొంత భూములకు మేలు కలిగేలా ముఖ్యమంత్రి అలైన్‌మెంట్‌ను అడ్డగోలుగా మార్చడం దుర్మార్గపు చర్య అని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం దిగివచ్చి రైతులకు న్యాయం చేయకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నాలు, రాస్తారోకోలతో ప్రభుత్వాన్ని నిలదీస్తామని ఆయన హెచ్చరించారు.

# ట్రాన్స్‌జెండర్‌లకు గౌరవం

## రేవంత్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం



**మేకార్తి దినపత్రిక హైదరాబాద్,సెప్టెంబరు:**

హైదరాబాద్, మెట్రో లో 20 మంది ట్రాన్స్‌జెండర్ల ను సెక్యూరిటీ గార్డులుగా నియమించింది తెలంగాణ ప్రభుత్వం ఈ క్రమంలో మెట్రో రైల్ లిమిటెడ్ సెక్యూరిటీ గార్డులుగా నియమిస్తూ నియామక పత్రాలు అందజేశారు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్. సెక్యూరిటీ గార్డు నియామ కాల కోసం దాదాపు 300 నుంచి 400 మంది దరఖాస్తు చేసుకోగా, నైపుణ్యం కలిగిన వారిని ఎంపిక చేసింది రేవంత్‌రెడ్డి ప్రభుత్వం.ఆదర్శంగా నిలవాలి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మీడియాతో మాట్లాడా రు. ట్రాన్స్‌జెండర్ల అభ్యున్నతికి, వారు ఆత్మగౌరవంతో జీవించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ( సంకల్పిం చారని ఈ నేపథ్యంలోనే వీరిని నియ మించారని పేర్కొన్నారు. ట్రాన్స్‌జెం దర్లు సమాజంలో గౌరవంగా బతకాల నే ఉద్దేశంతో ఈఅవకాశం కల్పిం చామ ని ఉద్ఘాటించారు. వారు కష్టపడి పనిచేయాలని సూచించారు. ఇతర ట్రాన్స్‌జెండర్లకు కూడా ఆదర్శంగా నిలవాలని చెప్పుకొచ్చారు. వీరు ఈ సమాజానికి ఏ మాత్రం తక్కువ కాదని నిరూపించుకోవాలని తెలిపారు. ట్రాన్స్‌జెండర్‌లకు ఇచ్చిన హామీలను సీఎం రేవంత్‌రెడ్డి కచ్చితంగా అమలు చేస్తారని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు.

## ఏబీవీపీ విద్యార్థుల ఆందోళన



**మేకార్తి దినపత్రిక హైదరాబాద్:**

నగరంలో ఏబీవీపీ విద్యార్థులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. కలెక్టరేట్ కార్యాలయం ముందు ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలంటూ నిరసన చేపట్టారు. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు చోటుచేసుకున్నాయి. రూ. 8500 కోట్ల బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బారికేడ్లు నెట్టుకుంటూ.. కలెక్టరేట్ లోపలికి వెళ్లేందుకు విద్యార్థులు యత్నించారు. సమాచారం మేరకు సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసు బలగాలు విద్యార్థులను అడ్డుకున్నారు. దీంతో నేతలకు, పోలీసులకు మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. దీంతో ఏబీవీపీ నేతలను, విద్యార్థులను పోలీసులు అరెస్ట్ చేసి సైదాబాద్ పీఎస్‌కు తరలించారు.

## మాటలకు,చేతలకు పొంతన లేదు




**మేకార్తి దినపత్రిక హైదరాబాద్, సెప్టెంబరు :**

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, విద్యా వ్యవస్థను కాపాడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్ మెంట్ మొత్తాన్ని విడుదల చేయాలని కోరుతూ ప్రైవేట్ కాలేజీలు చేస్తున్న ఆందోళనకు సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నుంచి ఒక్క పైసా కూడా రీయింబర్స్‌మెంటు బకాయిలు ఇవ్వలేదని, బకాయిలు భారీగా పెరిగిపోవడంతో ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితులు ఏర్పడ్డాయని, కాలేజీలను తాత్కాలికంగా మూసివేయాల్సిన దుస్థితి ఏర్పడిందని అన్నారు. కాగా, ప్రభుత్వ మాటలకు, చేతలకు పొంతన లేదని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. హుజూరాబాద్‌లో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రెండేళ్ల ఫీజులు బకాయి పెడితే.. ఈ సర్కారు ఇప్పటి వరకూ పైసా ఇవ్వలేదని మండిపడ్డారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక

## రోజుకో కొత్త ట్విస్ట్




**మేకార్తి దినపత్రిక హైదరాబాద్, సెప్టెంబర్ :**

ఉప ఎన్నిక సమీపిస్తున్న తరుణంలో జూబ్లీహిల్స్‌లో రాజకీయం రోజుకో కొత్త ట్విస్ట్ తెరపైకి వస్తోంది. తాజా ఈ ఉప ఎన్నికల్లో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న బరిలో దిగుతున్నట్లు తెలుస్తోంది. బీసీ నినాదానంతో ఆయన ఈ ఎన్నికల్లో పోటీ చేయనున్నారని సమాచారం. అలాగే ఈ ఉప ఎన్నికల్లో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సైతం పోటీ చేస్తుందనే ప్రచారం జరుగుతోంది. ఇక ఈ ఎన్నికల్లో ప్రధాన పార్టీలు నువ్వా నేనా అన్నట్లు బరిలోకి దిగేందుకు సన్నాహకాలు చేస్తున్నాయి. బీఆర్ఎస్ మళ్లీ జూబ్లీహిల్స్ స్థానాన్ని తావే కైవసం చేసుకునేందుకు వ్యూహాత్మకంగా పావులు కదుపుతోంది. అందులో భాగంగా మాజీ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ భార్య సునీతను బరిలోకి దింపేందుకు సన్నాహకాలు చేస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. మరోవైపు ఇప్పటికే ఈ నియోజకవర్గంలోని డివిజన్ నేతలతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. వరుసగా సమావేశమవుతూ.. వారికి దిశానిర్దేశం చేస్తున్నారు. అలాగే జనంలోకి వెళ్లి.. అధికార కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వేళ ఇచ్చిన హామీలకు ఎలా మంగళం పాడిందో వివరించాలంటూ కేటీఆర్ ఇప్పటికే సోదాహరణగా వివరించారు.

ఇంకోవైపు జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రభావం త్వరలో జరగనున్న జీహెచ్ఎంసీ ఎన్నికలపై పడుతుందని సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే స్పష్టం చేశారు. ఆ క్రమంలో నియోజకవర్గ నేతలు, పార్టీ నేతలతో ఆయన ఆదివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చేయాలని ఈ సందర్భంగా నేతలకు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అదీకాక.. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో గ్రేటర్ హైదరాబాద్‌లోని అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించలేదు.

ఈ నేపథ్యంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పార్టీ ఘన విజయం సాధించాలంటూ సీఎం రేవంత్ రెడ్డి కృత నిశ్చయంతో ఉన్నారు. అందుకోసం ప్రణాళికులు సిద్ధం చేస్తున్నారు. ఇక కల్వకుంట్ల కవితను పార్టీ నుంచి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సస్పెండ్ చేశారు. దీంతో ఆమె సైతం ఆ పార్టీకి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. దీంతో తెలంగాణ జాగృతి తరుపున ఆమె సైతం ఈ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం లేకపోలేదనే ఒక ప్రచారం సాగుతోంది.

## గ్రూప్-1 పరీక్షల వివాదాన్ని రాజకీయం చేయొద్దు



**మేకార్తి దినపత్రిక హైదరాబాద్,సెప్టెంబరు**

గ్రూప్-1 పరీక్షల వివాదాన్ని రాజకీయం చేయొద్దని ర్యాంకర్ల తల్లిదండ్రులు పేర్కొన్నారు. పలు పార్టీ నేతల రాజకీయాల కోసం తమ పిల్లల భవిష్యత్తు నాశనం చేయొద్దని సూచించారు. రూ.3 కోట్లు ఇచ్చి ఉద్యోగాలు కొనుక్కున్నారనే ఆరోపణలు సరికాదని చెప్పుకొచ్చారు. అసత్య ఆరోపణలు తమను తీవ్ర మనోవేదనకు గురిచేస్తున్నాయని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ర్యాంకర్ల తల్లిదండ్రులు ఓ ప్రకటన విడుదల చేశారు.

గ్రూప్-1 పరీక్షలపై ఆరోపణలు చేసే వారు వాటిని నిరూపించాలని ర్యాంకర్ల తల్లిదండ్రులు సవాల్ చేశారు. గ్రూప్-1 పోస్టులు కొన్నామన్న ప్రచారంతో తమ పిల్లలు ఇబ్బంది పడుతున్నారని వాపోయారు. ఈ పోస్టులు కొన్నామన్న ఆరోపణలపై విచారణకు తాము సిద్ధమని ర్యాంకర్ల తల్లిదండ్రులు ఛాలెంజ్ చేశారు. కొంతమంది రాజకీయ నేతలు కోర్టు తీర్పు వచ్చాకే గ్రూప్-1 పోస్టులు కొన్నామని ఆరోపణలు చేయడం సరికాదని పేర్కొన్నారు ర్యాంకర్ల తల్లిదండ్రులు. పరీక్షలు మళ్లీ రాయాలంటే ఎంతో ఖర్చుపెట్టాల్సి వస్తుందని చెపుకొచ్చారు. తమ పిల్లలు ఎంతో కష్టపడి ర్యాంకులు తెచ్చుకున్నారని తెలిపారు. కష్టపడి, పస్తులు ఉండి అప్పులు చేసి పిల్లలను చదివిచామని వివరించారు. సమాజం పట్ల చిన్న చూపు చూసే పరిస్థితి ఏర్పడుతోం దని ర్యాంకర్ల తల్లిదండ్రులు పేర్కొన్నా రు.

## తృటిలో తప్పిన ఘోర రోడ్డు ప్రమాదం

**మేకార్తి దినపత్రిక హైదరాబాద్, సెప్టెంబర్**

హైదరాబాద్‌లోని ఉప్పల్‌లో ఘోర రోడ్డు ప్రమాదం తృటిలో తప్పింది. ఆలయంలోకి సెప్టిక్ ట్యాంకర్ దూసుకువెళ్లింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు, పోలీసులు వెంటనే స్పందించి.. క్షతగాత్రుడిని గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మంగళవారం మధ్యాహ్నం.. ఉప్పల్‌లోని ఎన్‌జీఆర్ఐ రెండో ఎంట్రన్స్ గేట్ సమీపంలోని శ్రీ అభయాంజనేయ స్వామి వారి దేవాలయంలోకి ట్యాంకర్ దూసుకు వెళ్లింది. ఆ క్రమంలో ఆలయం ప్రహరీ గోడను ట్యాంకర్ అధిక వేగంతో ఢీ కొట్టింది.



# జాతీయం

## సివిల్ సర్వీస్ అధికారిణి ఇంట్లో
### భారీగా నోట్ల కట్టలు, నగలు



**మేకార్తి దినపత్రిక గువాహటి:**
అస్సాంకు చెందిన సివిల్ సర్వీస్ అధికారిణి నూపుర్ బోరా ముఖ్యమంత్రి ప్రత్యేక విజిలెన్స్ సెల్ సోదాల్లో అడ్డంగా పట్టుబడ్డారు. ఆమె ఇంట్లో రూ.92 లక్షల నగదు, రూ.2 కోట్లు విలువచేసే బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. భూకుంభకోణం, ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారనే ఆరోపణల నేపథ్యంలో ఈ దాడులు జరిగాయి.
అక్రమ సెటిలర్స్ పేరున ప్రభుత్వ, సతారా భూముల అక్రమ రిజిస్ట్రేషన్లకు బోరా పాల్పడినట్టు ఆరోపణలు ఉన్నాయని ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ (%ఎఅమ్ఖుత్ఖు దీఅంఖు ఌఖుతీమ్ఖు%) తెలిపారు. బెంగాలీ మాట్లాడే ముస్లింలను 'మియా'గా పిలుస్తారు. వీరిని బంగ్లాదేశ్ నుంచి వలస వచ్చిన అక్రమ వలసదారులుగా బీజేపీ చెబుతోంది.
ముందుగా అనుకున్న ప్రకారం బోరా నివాసంపై గత ఆదివారం రాత్రి దాడులు జరపాల్సి ఉండగా ఆమె గెస్ట్ హౌస్‌లో ఉండటంతో సోదాల్లో జాప్యం జరిగింది. సోమవారం ఉదయం ఆపరేషన్ తిరిగి ప్రారంభమైంది. గువాహటిలోని ఆమె నివాసంతో పాటు ఆమెకు సంబంధించిన మరో మూడు ప్రాంతాల్లో అధికారులు సోదాలు జరిపారు. బార్‌పేటలో అద్దెకు ఉంటున్న ఇంటిలో కూడా అధికారులు సోదాలు చేపట్టారు.
బోరాపై స్థానిక యాక్టివిస్ట్ గ్రూప్ క్రిషక్ ముక్తి సంగ్రామ్ సమితి లాంఛనంగా ఫిర్యాదు చేసింది. భూములకు సంబంధించిన సేవలకు ఆమె 'రేట్ కార్డ్' పెట్టారని, భూముల రికార్డుల్లో మార్పులు చేసేందుకు రూ.1,500 నుంచి రూ.2 లక్షల వరకూ లంచంగా తీసుకునే వారని కేఎంఎస్ఎస్ ఆరోపించింది. నూపుర్ బోరా కేవలం ఆరేళ్ల సర్వీసులోనే పెద్ద మొత్తంలో సంపద కూడబెట్టారని విజిలెన్స్ సెల్ అధికారులు తెలిపారు. కూడబెట్టిన ఆస్తులు, ఇందుకు సంబంధించిన డాక్యుమెంట్లను సోదాల్లో స్వాధీనం చేసుకున్నట్టు చెప్పారు.

## మంత్రి ఎద్దేవా జనం కోసమే
### సెలవు రోజుల్లో విజయ్ ప్రచారం



**మేకార్తి దినపత్రిక చెన్నై:**
తన పర్యటనలకు జనం అధిక సంఖ్యలో రావాలనే ఆలోచనతోనే తమిళగ వెట్రి కళగం నాయకుడు విజయ్( వారంతపు సెలవుదినాల్లో ప్రచారం చేస్తున్నారని రాష్ట్ర న్యాయశాఖ మంత్రి రఘుపతివిమర్శించారు. పుదుకోటలో సోమవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ విజయ్ రాకవల్ల డీఎంకే ఓటు బ్యాంక్ ఏ మాత్రం తగ్గే అవకాశమే లేదన్నారు. విజయ్ పర్యటనల్లో ప్రభుత్వ ఆస్తులకు నష్టం జరుగుతోందని, పోలీసు నిబంధనలు ఉల్లఘించి సభలు జరుపుతున్నారని, అందువల్లే పోలీసులు కేసులు నమోదుచేస్తున్నారని తెలిపారు. 2011లో డీఎంకేకు మద్దతుగా హాస్యనటుడు వడివేల్ ప్రచారం చేసినప్పుడు ప్రస్తుతం విజయ్ రోడ్‌షోల కంటే అధికసంఖ్యలో జనాలు వచ్చారని ఆయన చెప్పారు. శని, ఆదివారాలు స్కూళ్లు, కాలేజీలకు సెలవు కనుక యువకులను పెద్ద సంఖ్యలో సభకు వస్తారని భావించే విజయ్ ఆ రెండు రోజులు మాత్రమే ప్రచారం చేయడం గర్హనీయమని మంత్రి రఘుపతి అన్నారు.

## యువరాజ్ సింగ్,రాబిన్ ఉతప్ప
### సోనూసూద్‌కి ఈడీ నోటీసులు




**మేకార్తి దినపత్రిక ఢిల్లీ:**
అక్రమ బెట్టింగ్ యాప్‌ల ప్రకటనలపై ఈడీ దర్యాప్తు కొనసాగుతుంది. ఈ మేరకు ఇప్పటికే పలువురు సెలబ్రిటీలకు ఈడీ సమన్లు జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే తాజాగా.. క్రికెటర్లు రాబిన్ ఉతప్ప, యువరాజ్ సింగ్ విచారణకు హాజరు కావాలని ఈడీ సమన్లు జారీ చేసింది. వీరితో పాటు నటుడు సోనూసూద్‌కి కూడా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సమన్లు పంపారు. వచ్చే సోమవారం ఉతప్ప, యువరాజ్ మంగళవారం, బుధవారం సోనూసూద్ విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. ఈనెల 14వ తేదీన సినీ నటి ఊర్వశి రౌతేలా, మాజీ ఎంపీ మిమి చక్రవర్తికి ఈడీ నోటీసులు జారీ చేసింది. ఈ మేరకు మిమి చక్రవర్తి) విచారణ హాజరు కాగా.. ఇవాళ(మంగళవారం) ఊర్వశి రౌతేలా ఢిల్లీలోని ఈడీ కార్యాలయానికి విచారణకు హాజరయ్యారు. వీరిపై మనీ లాండరింగ్ చట్టం ఉల్లంఘనతో పాటు అక్రమ బెట్టింగ్ యాప్‌ల ప్రచారంలో భాగస్వామ్యం ఉన్నట్టు ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఈడీ వీరికి సమన్లు జారీ చేసింది. కాగా,తో పాటు పలు బెట్టింగ్ యాప్‌లు వినియోగదారులు, పెట్టుబడిదారులను మోసం చేశాయని కేంద్ర ప్రభుత్వం పేర్కొనడంతో, ఈడీ మనీ లాండరింగ్, పన్ను ఎగవేత కోణంలో పెద్ద ఎత్తున దర్యాప్తు చేస్తోంది. ఇప్పటికే క్రికెటర్లు శిఖర్ ధావన్, సురేష్ రైనా ఈడీ విచారణకు హాజరైన విషయం తెలిసిందే.

## రాజకీయాల్లోకి ఎవరొచ్చినా వారికి డీఎంకే టార్గెట్



**మేకార్తి దినపత్రిక చెన్నై:**
కొత్తగా రాజకీయాల్లోకి ఎవరొచ్చినా ప్రజలకు తాము చేయబోయే సత్కార్యాలను గురించి చెప్పకుండా డీఎంకేని అదే పనిగా తిట్టడమే ఆనవాయితీగా మారిందని ఎంపీ కనిమొళి ఆవేదన వ్యక్తం చేశారు. డీఎంకే వ్యవస్థాపకుడు అన్నాదురై జయంతి సందర్భంగా కన్నియాకుమారిండ్‌ఠాణా జంక్షన్ వద్దనున్న విగ్రహానికి ఆమె పూలమాల వేసి నివాళు లర్పించారు.
ఆ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ.. రాజకీయ ప్రవేశం చేసేవారంతా డీఎంకేపై విమర్శలు చేస్తేనే తమ పార్టీకి గుర్తింపు లభిస్తుందని భావించడం పరిపాటిగా మారిందన్నారు. ఏడు దశబ్దాలకు పైగా ప్రజలతో మమేకమైన డీఎంకేని దూషించే అర్హత తమకు ఏ మాత్రం లేదని తెలిసి కూడా కొత్త పార్టీల నేతలు దూషిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి మనో తంగరాజ్, కన్నియాకుమారి మేయర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు

## వీల్ చైర్‌లోనే పార్లమెంటుకు వెళ్తా
### రాజకీయాల నుంచి రిటైర్ కాను



**మేకార్తి దినపత్రిక బెంగళూరు:**
రాజకీయాలనుంచి రిటైర్డు అయ్యేది లేదని, ప్రస్తుతం 93ఏళ్లు అని ఆరోగ్య సమస్యలు ఉన్నాయని అయినా వీల్ చైర్‌లోనే పార్లమెంటుకు వెళ్తానని మాజీ ప్రధాని దేవెగౌడ అన్నారు. హాసన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. చెన్నై - బెంగళూరు నేషనల్ ఎక్స్‌ప్రెస్ వే, బెంగళూరు - హైదరాబాద్ హైవేల ప్రాధాన్యత ప్రధానమంత్రికి వివరించానని, వచ్చే బడ్జెట్‌లో ఎక్కువ గ్రాంట్లు రానున్నాయన్నారు.
కావేరి, కృష్ణా నదుల నీటి కేటాయింపులు, రోడ్ల విస్తరణ అవసరమన్నారు. అస్కర్ ఫెర్నాండెజ్ కాలంలో శిరాడిఘాట్ వద్ద సొరంగమార్గం నిర్మించాలని ప్రతిపాదనలు సూచించానని, అయితే ఇప్పటికీ సాధ్యం కాలేదన్నారు. వయసు పైబడినా రాజకీయ ప్రయోజనాలకోసం మాట్లాడనన్నారు. 65ఏళ్ల పాటు రాజకీయ జీవనంలో కొనసాగానని, రాష్ట్ర అభివృద్ధికి శక్తికి మించి పోరాటం చేశానన్నారు.

## రాజకీయాల్లోకి సీఎం సిద్దరామయ్య మనవడు



**మేకార్తి దినపత్రిక ,బెంగళూరు:**
రాజకీయాలలోకి వారసులు రావడం కొత్తేమి కాదు. అయితే వారసత్వ రాజకీయాలకు వ్యతిరేకంగా మాట్లాడే సీఎం సిద్దరామయ్య మరో వారసుడు రాజకీయాలలోకి వచ్చేందుకు సిద్ధమవుతున్నట్లు చర్చలు జోరందుకున్నాయి. ఇప్పటికే సిద్దరామయ్య కుమారుడు డాక్టర్ యతీంద్ర వరుణ నుంచి ఓసారి ఎమ్మెల్యేగా కొనసాగి, ప్రస్తుతం ఎమ్మెల్సీగా ఉన్నారు. అయితే సీఎం మనవడు ధవన్ రాకేశ్‌ను రాజకీయాల్లోకి తీసుకొచ్చే ఆలోచన ఉన్నట్లు తెలుస్తోంది.
సిద్దరామయ్య రాజకీయ వారసుడిగా పెద్ద కుమారుడు రాకేశ్‌ను రాజకీయాల్లోకి తీసుకురావాలని ప్రయత్నించారు. అయితే రాకేశ్ అకాలమరణం చెందిన విషయం తెలిసిందే. ఆ తర్వాతనే యతీంద్రను రాజకీయాల్లోకి తీసుకొచ్చారు. సిద్దరామయ్య మరోసారి పోటీ చేసే ఆలోచనలో లేనట్లు తెలుస్తోంది. గత ఎన్నికల వేళ వరుణ నియోజకవర్గంలో ఇవే చివరి ఎన్నికలని ప్రకటించారు. నామినేషన్ సమయంలోనూ ధవన్ రాజకీయాల్లోకి వస్తారని ప్రస్తావించిన విషయం కూడా ఉంది. మారుతు న్న రాజకీయాలలో రిటైర్డు అయ్యేది లేదని ఇటీవలే ప్రకటించారు.
ప్రస్తుతం ప్రాతినిధ్యం వహిస్తున్న వరుణ నుంచి మనవడు ధవన్‌ను పోటీ చేయించాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. వరుణలో అంబేద్కర్ విగ్రహావిష్కరణలో రాకేశ్‌ను కాంగ్రెస్ నాయకులు స్మరించారు.ఇదే సందర్భంలోనే పలువురు నాయకులు ధవన్‌ను రాజకీయాలలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఇలా ధవన్ రాజకీయ ప్రవేశానికి అడుగలు పడుతునట్లు తెలుస్తోంది. అదే జరిగితే మరో కుటుంబం నుంచివారసుడు రాజకీయాల్లోకి ప్రవేశించే అవకాశం ఉంది.

## ఓట్ల కోసం కాదు ప్రజల కోసమే మా పథకాలు



**మేకార్తి దినపత్రిక ,చెన్నై:**
రాష్ట్రంలోని ద్రావిడ తరహా డీఎంకే ప్రభుత్వం ఓట్ల కోసం పథకాలను అమలు చేయడం లేదని, అన్ని వర్గాలవారు అన్ని సదుపాయాలు పొందాలనే లక్ష్యంతోనే కొత్త పథకాలను అమలు చేస్తోందని ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ పేర్కొన్నారు. చేపాక్ కలైవానర్ అరంగంలో సామాజిక సంక్షేమం, మహిళా సాధికార శాఖల ఆధ్వర్యంలో సోమవారం 'అన్బుకరంగళ్' అనే కొత్త పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో సీఎం మాట్లాడుతూ.. డీఎంకే వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి దివంగత అన్నాదురై జయంతి సందర్భంగా చిన్నారుల కోసం అన్బుకరంగళ్ పథకాన్ని ప్రారంభించడం తనకెంతో సంతోషంగా ఉందన్నారు.
'పేదల చిరునవ్వుల్లోనే దేవుడిని చూడగలం' అని అన్నాదురై చెబుతుండేవారని, అలాంటి నిరుపేద కుటుంబాల్లో కాసింత చిరునవ్వును తెప్పించడం కోసమే ఈ పథకాన్ని రూపొందించామని, జిల్లా కలెక్టర్లందరూ శ్రమించి అర్హుల వివరాలు సేకరించి 6082 మంది లబ్ధిదారులను ఎంపిక చేశారని చెప్పారు. తానెప్పుడూ సీఎం పదవిని ప్రజలు అప్పగించిన బాధ్యతగానే భావిస్తానన్నారు. కానీ ఇతరులు మాత్రం ఆ పదవిని తమ విలాసాల కోసం వాడుకుని, ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించి, ఎన్నికల సమయంలో ఒకటీరెండు ఆకర్షణీయమైన హామీలు ప్రకటించి మళ్ళీ అధికారంలోకి రావాలని తాపత్రయపడుతుంటారని విమర్శించారు.
కార్యక్రమంలో భాగంగా తల్లిదండ్రులను కోల్పోయిన, తల్లిదండ్రుల్లో ఒకరిని కోల్పోయి, ఆర్థికస్థితి లేని తల్లి లేదా తండ్రి సంరక్షణలో ఉన్న చిన్నారులను 18 యేళ్ల వరకు చదివించేందుకు ప్రతినెలా రూ.2000 చెల్లించే ప్రస్తుతం అమలులో ఉన్న 'తాయుమానవర్ పథకం'తో పాటు ఈ కొత్త పథకానికి శ్రీకారం చుట్టి, కొంతమంది చిన్నారులకు ఆయన రూ.2వేల చెక్కులను అందజేశారు. ఇదే విధంగా తల్లిదండ్రులను కోల్పోయి ప్లస్-2 (12వ తరగతి) ఉత్తీర్ణులై ఉన్నత విద్య చదువుతున్న 1340 మంది విద్యార్థులకు ఉచితంగా లాప్‌టాపలను స్టాలిన్ అందజేశారు. డీఎంకే ప్రభుత్వం ఓట్ల కోసం పథకాలను అమలు చేయదని, ప్రజల దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకునే ప్రతిపథకాన్ని ఆచితూచి అమలు చేస్తుందన్నారు. ఆర్థికంగా వెనుబడిన హిజ్రాల బ్రతుకులో వెలుగు నింపే పథకాలను అమలు చేశామని, ఇక మహిళలు ఆర్థికపరంగా ఉన్నతస్థితికి చేర్చాలనే సత్సంకల్పంతోనే కలైంజర్ మహిళా సాధికారిక పథకం క్రింద అర్హులైన గృహిణులకు ప్రతినెలా రూ.1000లు వారి బ్యాంక్ ఖాతాల్లోనే జమ చేస్తున్నామని గుర్తు చేశారు. రాబోవు ఎన్నికల్లో మళ్ళీ అధికారంలోకి రావాలనే ఆశతో తమ ప్రభుత్వం ఇలాంటి పథకాలను అమలు చేయడం లేదని, అందరికీ అన్ని సదుపాయా లు అనే ఏకైక లక్ష్యాన్ని సాధించడం కోసమే అమలు చేస్తున్నామని చెప్పారు. ఎన్నికల్లో ఓట్లు తమ ప్రభుత్వంపై, తనపైనా ప్రజలకున్న నమ్మకాన్ని తెలియజేస్తాయన్నారు.
అన్బుకరంగళ్ పథకం లబ్దిదారులు ఉన్నత చదువుల్లోనూ రాణించి ఐపీఎస్, ఐఏఎస్ అధికారులుగా రాష్ట్రానికి సేవలందించాలని ఆశపడుతున్నానని, ఆ ఆశను బాలబాలికలు నెరవేరుస్తారనే నమ్మకం తనకుందని స్టాలిన్ పేర్కొన్నారు. కార్యక్రమానికి ముందు గా సామాజిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వస్తు ప్రదర్శనను సందర్శించారు. కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి, మంత్రులు కేఎన్ నెహ్రూ, పీకే శేఖర్‌బాబు, గీతా జీవన్, ఎం.సుబ్రమణ్యం, చెన్నై మేయర్ ప్రియ, ఎమ్మెల్యేలు ఇ.పరంధామన్, తాయగం కవి, డిప్యూటీ మేయర్ ఎం.మహేషకుమార్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎన్.మురుగానందం, సామాజిక సంక్షేమ శాఖ కార్యదర్శి జయశ్రీ మురళీధరన్, శిశు సంక్షేమం, ప్రత్యేకసేవల శాఖ సంచాలకులు శిల్పా ప్రభాకర్ సతీష్, సామాజిక సంక్షేమ సంస్థ సంచాలకులు ఎంఎస్ సంగీతా, రాష్ట్ర ఆదర్శ పాఠశాలల విభాగం మెంబర్ సెక్రటరీ ఇరా సుదన్ పాల్గొన్నారు.

# అంతర్జాతీయం

## ఆపరేషన్ సిందూర్‌లో మసూద్ అజార్ కుటుంబం ముక్కచెక్కలు




**మేకార్తి దినపత్రిక ఇస్లామాబాద్:**
పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' పాక్‌లోని ఉగ్రవాదుల వెన్నులో చలిపుట్టించింది. ఉగ్రవాదుల రహస్య స్థావరాలపై భారత ఆర్మీ విరుచుకుపడి వాటిని నేలమట్టం చేసింది. ఈ దాడుల్లో జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజార్ కుటుంబంలోని పలువురు ప్రాణాలు కోల్పోయారు. జైషే కమాండర్ మసూద్ ఇలియాస్ కశ్మీరీ తాజాగా ఈ విషయాన్ని అంగీకరించారు. మే 7న భారత దళాలు బహవల్‌పూర్‌లోని జైషే ప్రధాన కార్యాలయంపై జరిపిన దాడుల్లో అజార్ కుటుంబం ముక్కలైందని కశ్మీరీ తెలిపారు. ఇందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు వైరల్ అవుతోంది.
ఉగ్రవాదాన్ని స్వీకరించి దేశ సరిహద్దులను కాపాడేందుకు ఢిల్లీ, కాబూల్, కాందహార్‌లతో పోరాడాం. ఇందుకోసం మేము అన్నీ త్యాగం చేశాం. మే 7న భారత దళాలు బహవలాపూర్‌లో జరిపిన దాడుల్లో మౌలానా మసూద్ అజార్ కుటుంబ ముక్కలైంది' అని కశ్మీరీ ఆ వీడియోలో పేర్కొన్నారు. పంజాబ్‌లోని బహవలాపూర్‌లోని భారీ కాంప్లెక్స్‌పై భారత వాయుసేన జరిపిన దాడుల్లో తన కుటుంబానికి చెందిన 10 మంది సభ్యులు, నలుగురు సన్నిహితులు ప్రాణాలు కోల్పోయినట్టు మసూద్ అజార్ గత మేలో వెల్లడించారు. అజార్ చెప్పిన కాంప్లెక్స్‌ను జైషే ఆపరేషన్ హెడ్‌క్వార్టర్స్‌గా ఆ తర్వాత గుర్తించారు.
పహల్గాం ఉగ్రదాడికి ప్రతిగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌లో పాక్‌లోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలు నేలమట్టమయ్యాయి. 100 మందికి పైగా ఉగ్రవాదులు హతమయ్యారు.

## న్యూయార్క్ టైమ్స్‌పై ట్రంప్ గుస్సా
### రూ.1.32 లక్షల కోట్లకు పరువు నష్టం దావా



**మేకార్తి దినపత్రిక ఇంటర్నెట్ డెస్క్:**
తన పరువుకు నష్టం కలిగించేలా ఏళ్ల తరబడి తప్పుడు కథనాలు వండి వారుస్తోందంటూ న్యూయార్క్ టైమ్స్ పత్రికపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మండిపడ్డారు. సంస్థపై రూ.1.32 లక్షల కోట్లకు పరువు నష్టం దావా వేసినట్టు తన సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్‌లో తాజాగా వెల్లడించారు. లైంగిక నేరగాడు జెఫ్రీ ఎప్‌స్టీన్ కేసుకు సంబంధించి కూడా న్యూయార్క్ టైమ్స్ తనపై తప్పుడు కథనాలను ప్రచురించిందని ట్రంప్ ఆరోపించారు
ఈ సందర్భంగా న్యూయార్క్ టైమ్స్‌పై ట్రంప్ సోషల్ మీడియాలో అగ్గిమీద గుగ్గిలమయ్యారు. అమెరికా చరిత్రలో అత్యంత దిగజారిన, చెత్త పత్రికల్లో న్యూయార్క్ టైమ్స్ ఒకటని వ్యాఖ్యానించారు. వామపక్ష డెమాక్రటిక్ పార్టీకి కరపత్రంగా మారిపోయిందని అన్నారు. మునుపటి ఎన్నికల్లో కమలా హ్యారిస్ అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ మొదటి పేజీలో ప్రకటించారని, ఇలాంటిది మునుపెన్నడూ చూడలేదని తెలిపారు. తనపై అవాకులు చవాకులు మాట్లాడేందుకు న్యూయార్క్ టైమ్స్‌కు చాలా కాలంపాటు అవకాశం లభించిందని కామెంట్ చేశారు. ఇక్కడితో ఈ ఒరవడి ముగిసినట్టేనని అన్నారు. తనపైనా, తన కుటుంబం, వ్యాపారాలు, తన మద్దతుదారులుపైనా ఈ పత్రిక దశాబ్దాలుగా అసత్యాలు ప్రచారం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు ఏమిటీ జెఫ్రీ ఎప్‌స్టీన్ కేసు
లైంగిక నేరగాడు జెఫ్రీ ఎప్‌స్టీన్ కేసు అమెరికాలో కొన్నేళ్ళుగా కలకలం రేపుతోంది. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న యువతులకు, మైనర్ బాలికలకు డబ్బు ఎరగా వేసి ఫ్లోరిడా, వర్జిన్ ఐల్యాండ్స్, తదితర ప్రాంతాల్లోని నివాసాల్లో వారిపై అఘాయిత్యాలకు పాల్పడేవాడు. బాధితుల సాయంతో మరికొంత మందిని ట్రాప్ చేసేవాడు. అతడికి అమెరికా ప్రముఖులతో కూడా సన్నిహిత సంబంధాలు ఉండేవని అక్కడి మీడియా చెబుతోంది. ఈ క్రమంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రస్తావన కూడా అమెరికాలో కలకలం రేపుతోంది. ఎప్‌స్టీన్‌తో కలిసి ట్రంప్ దిగిన ఫొటోలు కూడా వైరల్ అయ్యాయి. ఇక లైంగిక ఆరోపణలకు సంబంధించి 2008 ఓసారి అరెస్టయ్యి జైలు శిక్ష తరువాత జెఫ్రీ విడుదలయ్యాడు. ఆ తరువాత 2019లో మీటూ ఉద్యమం సందర్భంగా మరోసారి జైలుపాలయ్యాడు. 2019లో అతడు జైల్లో ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ నేపథ్యంలో డొనాల్డ్ ట్రంప్ న్యూయార్క్ టైమ్స్‌పై కేసు వేశారు.

## భారత్‌తో మా బంధాన్ని తెంచేందుకు చేసే ప్రయత్నాలు విఫలమవుతాయి



**మేకార్తి దినపత్రిక ఇంటర్నెట్ డెస్క్:**
భారత్‌తో తమ బంధం కాలపరీక్షకు నిలిచినదని రష్యా విదేశాంగ శాఖ తాజాగా పేర్కొంది. ఈ బంధాన్ని తెంచేందుకు చేసే ప్రయత్నాలన్నీ అంతిమంగా విఫలమవుతాయని హెచ్చరించింది. రష్యా చమురు కొనుగోలు చేస్తున్నందుకు భారత్ సహా ఇతర రష్యా మిత్ర దేశాలపై యూరప్, నాటో దేశాలు సుంకాలు విధించాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఒత్తిడి చేస్తున్నారు. ఈ నేపథ్యంలో రష్యా విదేశాంగ శాఖ ఈ కామెంట్స్ చేసింది. భారత్, రష్యాల బంధం స్థిరమైన రీతిలో పురోగమిస్తోందని వ్యాఖ్యానించింది
%అమెరికా, నాటో దేశాల నుంచి వస్తున్న ఒత్తిడికి ఎదురొడ్డి నిలుస్తున్న భారత్‌పై రష్యా ప్రశంసల వర్షం కురిపించింది. బెదిరింపులకు లొంగకుండా ఇచ్చిన మాటకు కట్టుబడి భారత్ ఉందంటూ పొగడ్తల్లో ముంచెత్తింది. రష్యాతో దీర్ఘకాలిక బంధం, అంతర్జాతీయ వ్యవహారాల్లో వ్యూహాత్మక స్వేచ్ఛకు అనుగుణంగా భారత్ చర్యలు ఉన్నాయని రష్యా విదేశాంగ శాఖ అధికారులు పేర్కొన్నారు. జాతీయ ప్రయోజనాలు, సార్వభౌమత్వానికి భారత్-రష్యా భాగస్వామ్యం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు దేశాల మధ్య రవాణా సౌకర్యాలు పెంచేందుకు, జాతీయ కరెన్సీల్లో చెల్లింపులకు, కొత్త పేమెంట్ విధానాల అభివృద్ధికి రెండు దేశాలు కలిసి పనిచేస్తున్నాయని రష్యా విదేశాంగ శాఖ అధికారులు పేర్కొన్నారు. పౌర, మిలిటరీ రంగాలకు చెందిన అనేక ప్రాజెక్టులను భారత్ రష్యా ఇప్పటికే కలిసి నిర్వహిస్తున్నాయి. అంతరిక్ష రంగం, అణుశక్తిలో కూడా కలిసికట్టుగా పనిచేస్తున్నాయి (%ర్‌తీఫ్‌వస్త్రఅష ఖశీఅశీఎఎ ×అఎఖు). భారతపై అమెరికా 50 శాతం సుంకం విధించిన విషయం తెలిసిందే. రష్యా చమురు కొనుగోలు చేస్తున్న ఇతర దేశాలపై సుంకాలు మరింత పెంచాలని కూడా ట్రంప్.. జీ7, నాటో దేశాలపై ఒత్తిడి తెస్తున్నారు. చైనాపై 100 శాతం సుంకాలు విధించాలని కూడా డిమాండ్ చేశారు. ఇదిలా ఉంటే భారత్-అమెరికా మధ్య వాణిజ్య డీల్ కుదిరేందుకు తెర వెనుక ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. త్వరలో ఒప్పందం కుదరచ్చని విశ్లేషకులు కామెంట్ చేస్తున్నారు.

# ఆర్టీఐ-2005 చట్టాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలి

**సమాజంలోని ప్రతి వ్యక్తికి సమాచారం తెలుసుకునే హక్కు ఉంది**

**ప్రజా సమాచార అధికారి ఆర్టీఐపై సంపూర్ణ అవగాహన కల్గి ఉండాలి**

**సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో సమాచార హక్కు చట్టంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాన సమాచార కమిషనర్**







మేకార్తి దినపత్రిక సెప్టెంబర్ సిరిసిల్ల ప్రతినిధి

జిల్లాలో సమాచార హక్కు చట్టం (ఆర్టిఐ) 2005 ను అధికారులు కట్టుదిట్టంగా అమలు చేయాలని రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ జి. చంద్రశేఖర్ రెడ్డి అన్నారు.సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సమాచార హక్కు చట్టం పై మంగళవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ జి. చంద్రశేఖర్ రెడ్డి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, సమాచార హక్కు చట్టం కమిషనర్లు దేశాల భూపాల్, పీవీ శ్రీనివాస రావు, అయోధ్య రెడ్డి, మెహసిన పర్వీన్ లతో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ జి. చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, సమాచార హక్కు చట్టం గత కొన్ని రొజులుగా నిర్లిప్తత ఏర్పడినట్లు భావం అందరిలో వచ్చిందని, 2 సంవత్సరాల పాటు ఆర్టిఐ కమిషనర్ నియామకం కాకపోవడంతో 17 వేల కేసులు పెండింగ్ ఉన్నాయని అన్నారు.

పెండింగ్ కేసులను త్వరగా డిస్పోస్ చేయడంతో పాటు అధికారులలో ఉన్న నిర్లక్ష్యం తొలగించాలనే ఉద్దేశంతో జిల్లాల పర్యటన చేపట్టామని అన్నారు. మెదక్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం మొదలగు జిల్లాలో ఇప్పటి వరకు పర్యటించామని అన్నారు. ఆర్టిఐ చట్టం పై జిల్లా అధికారులకు అవగాహన కల్పించామని అన్నారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ప్రజా సమాచార అధికారి, మొదటి అప్పిలేట్ అథారటి, రెండవ అప్పిలేట్ అథారటి పేర్లు, ఫోన్ నెంబర్ లతో కూడిన బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు.

2005 పార్లమెంట్ ఆమోదించిన చట్టం ప్రకారం ప్రభుత్వ కార్యాలయంలో సిటిజన్ చార్ట్ తో పాటు సెక్షన్ 4 (1) (%ఎ%) వివరాలు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు అప్ డేట్ చేయాలని, అటువంటి అంశాలను అధికారుల దృష్టికి తీసుకుని వస్తున్నామని అన్నారు. అధికారులు పారదర్శకంగా విధులు నిర్వహించాలని, ఎవరికి భయపడాల్సిన అవసరం లేకుండా ప్రజలు కోరిన సమాచారం నిర్ణీత సమయంలో అందించాలని అన్నారు. ఆర్టిఐ చట్టం ప్రకారం అవగాహనతో అమలు చేస్తే అక్రమాలు తగ్గిపోతాయని అన్నారు. ప్రజలు సమాచారం అధికంగా తెలునుకోవడం వల్ల జరిగే మోసాల నుంచి తప్పించుకోవచ్చని అన్నారు.సామాన్యుడు చేతిలో వజ్రాయుధం ఆర్టిఐ చట్టం అని అన్నారు. సమాజంలో వాచ్ డాగ్ లాగా సమాచార హక్కు చట్టం పని చేస్తుందని తెలిపారు . జిల్లా అధికారులు సమాచార హక్కు చట్టాన్ని తప్పనిసరిగా పాటిస్తూ పారదర్శకంగా అమలు చేయాలని అన్నారు.

జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, 2005 లో వచ్చిన సమాచార హక్కు చట్టం కారణంగా ప్రభుత్వ పాలనలో పారదర్శకత జవాబుదారితనం పెరిగిందని అన్నారు. మండల స్థాయిలో సమాచార హక్కు చట్టంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని అన్నారు. ప్రతి కార్యాలయం కు వచ్చే ఆర్టిఐ దరఖాస్తుకు సకాలంలో సమాధానం అందించేలా అధికారులకు ఆదేశాలు అందించామని అన్నారు.

ఆర్టిఐ చట్టం పై అధికారులందరికి సమగ్రమైన అవగాహన కల్పించి పటిష్టంగా అమలు జరగాలని లక్ష్యంగా ఆర్టిఐ కమిషన్ లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. ప్రతి అధికారి తన హక్కులు , బాధ్యతలు చట్టపరంగా పాటించాల్సిన మార్గదర్శకాలను తెలుసుకొని సమాచార హక్కు చట్టం పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. ఆర్టిఐ చట్టాన్ని నిజమైన స్ఫూర్తితో పూర్తి స్థాయిలో అమలు చేయాలని అన్నారు.

ఆర్టిఐ కమిషనర్లు అందించిన సూచనలు సలహాలను సిరిసిల్ల జిల్లా లోని ప్రజా సమాచార అధికారులు తూచా తప్పకుండా పాటించాలని, చిన్నచిన్న కారణాల వల్ల సమాచారం ఇవ్వని కేసులను త్వరగా డిస్పోస్ చేయాలని ఆదేశించారు. సమాచార హక్కు చట్టం పకడ్బందీగా అమలు చేయడం ద్వారా పాలనలో పారదర్శకత ఉంటుందని అన్నారు.

సమాచార హక్కు చట్టం కమిషనర్ లు మాట్లాడుతూ, ఆర్టిఐ చట్టం ప్రజల్లో తీసుకుని వెళ్ళెందుకు వారదులుగా ప్రభుత్వ అధికారులు సిబ్బంది పని చేయాలని అన్నారు. సమాజంలోని ప్రతి వ్యక్తికి సమాచారం అడిగే హక్కు కల్పించిన వజ్రాయుధం ఆర్టిఐ చట్టం అని అన్నారు. ప్రతి ప్రజా సమాచార అధికారి ఆర్.టి.ఐ. చట్టం పై సంపూర్ణ అవగాహన కల్గి ఉండాలని అన్నారు. 2005 లో భారత ప్రభుత్వం సమాచార హక్కు చట్టం మన దేశంలో వచ్చిందని అన్నారు. ప్రజా సమాచార అధికారి తప్పుడు సమాచారం అందించినా,ఆలస్యం చేసినా ఆర్టిఐ చట్టం సెక్షన్ 21,22 ప్రకారం ఆర్టిఐ కమిషన్ చర్యలు తీసుకోవచ్చని ఆయన తెలిపారు. ఆర్టిఐ చట్టం నిబంధనలు తెలుసుకొని ప్రతి అధికారి పాటించాలని అన్నారు.2 సంవత్సరాల పైగా ఆర్టిఐ కమిషన్ లేని కారణంగా సుమారు 15000 పైగా కేసులు పెండింగ్ ఉన్నాయని అన్నారు.ప్రస్తుతం పెండింగ్ కేసులు త్వరితగతిన పూర్తి చేయాలనే లక్ష్యంతో ఆర్టిఐ కమిషన్ క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ తగు వేగవంతమైన చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఆర్టిఐ చట్టం అమలు లో నిర్లక్ష్యం వహిస్తే అనవసరపు అనుమానాలకు తావు ఉంటుందని అన్నారు. ఆర్టిఐ దరఖాస్తులను సకాలంలో డిస్పోస్ చేయడం ద్వారా ప్రజలలో ఉన్న అనుమానాలు తీరి పోతాయని అన్నారు. ప్రపంచంలో భారతదేశం సమాచార హక్కు చట్టం అమలులో 8వ స్థానంలో ఉందని అన్నారు. మన దగ్గర ఉన్న సమాచారాన్ని నిబంధనల ప్రకారం అందించాలని అన్నారు.మన అధికారులు అనవసరంగా భయాందోళనలకు గురై సమాచారాన్ని దాచి పెట్టాల్సిన అవసరం లేదని అన్నారు. సెక్షన్ 81 ప్రకారం వ్యక్తిగత సమాచారం మాత్రమే ఇవవద్దని, దీనిని దుర్వినియోగం చేయవద్దని అన్నారు.

ఆర్టిఐ చట్టం అమలులో ప్రపంచంలో భారతదేశం మొదటి స్థానానికి చేరుకోవాలని మన దేశంలో తెలంగాణ రాష్ట్రం ప్రథమంగా సమాచార హక్కు చట్టం అమలు చేసే దిశగా ఉండాలని వారు ఆకాంక్షించారు.

అనంతరం ప్రజా సమాచార అధికారులకు ఆర్టిఐ చట్టం అమలులో ఉన్న సందేహాలను అడిగి నివృత్తి చేసుకున్నారు. అనంతరం సమాచార హక్కు చట్టం సంబంధించి జిల్లా లో పెండింగ్ ఉన్న 134 కేసులను కమిషన్ సభ్యులు జిల్లా సమీకృత కార్యాలయ భవనంలో పరిశీలించి పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల,వేములవాడ అదనపు ఎస్పీలు చంద్రయ్య, శేషాద్రిని రెడ్డి, ఆర్డీవోలు వెంకటేశ్వర్లు,రాధాబాయి, జిల్లాలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల ఫస్ట్ అప్పిలేట్ అధికారులు, పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్లు పోలీస్ అధికారులు సంబంధిత అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గూగుల్ అమెరికా కంపెనీయా

## భారత కంపెనీయా



మేకార్తి దినపత్రిక సెప్టెంబర్ ప్రతినిధి

సుందర్‌పిచాయ్‌కి ట్రంప్ హెచ్చరిక.. ఈ బెదిరింపులు నా దగ్గర వద్దు.. నాకు విద్య, జ్ఞానం ఇచ్చింది భారతదేశం.. నేను అమెరికాకు సేవ చేయడం లేదు.. మానవాళికి సేవ చేస్తున్నాను.. ధీటుగా సమాధానం చెప్పిన సుందర్ పిచాయ్! ప్రపంచ ఆర్థిక సదస్సులో, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారతదేశాన్ని ప్రపంచ వేదికపై అవమానించడానికి ప్రయత్నించినప్పుడు, సుందర్ పిచాయ్ యొక్క నిశ్శబ్దమైన, అదే సమయంలో శక్తివంతమైన సమాధానం అంతర్జాతీయ స్థాయిలో సంచలనం సృష్టించింది. ఇది కేవలం అభిప్రాయ భేదం కాకుండా, గౌరవం, బలం మరియు నిజమైన నాయకత్వానికి నిదర్శనంగా నిలిచింది.

సదస్సులో భారతదేశం తరపున విదేశాంగ మంత్రి జైశంకర్ మరియు గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ కూర్చున్నారు. ఆ సమయంలో, ట్రంప్, "భారతదేశం సాంకేతికత మరియు ప్రజాస్వామ్యం గురించి గొప్పగా మాట్లాడుతుంది. కానీ అమెరికన్ సంస్థలు, అమెరికన్ వ్యవస్థలు లేకుండా భారతదేశంలో ఈ పురోగతి సాధ్యమవుతుందా?" అని ప్రశ్నించి భారతదేశాన్ని అవమానించడానికి ప్రయత్నించారు.

ట్రంప్ మాటలకు సమాధానం ఇవ్వమని జైశంకర్ సైగ చేయగా, సుందర్ పిచాయ్ మాట్లాడటం ప్రారంభించారు. ఆయన గొంతులో వినయం ఉన్నప్పటికీ, శక్తివంతమైన సంకల్పం కనిపించింది. "అయ్యా, నేను భారతదేశంలో పుట్టాను. నా దేశం నాకు విద్యను ఇచ్చింది, విలువలు నేర్పింది. జ్ఞానానికి మరియు సాంకేతికతకు పాస్‌పోర్ట్ ఉండదు. భారతీయ ఉపాధ్యాయులు, ఇంజనీర్లు మరియు కుటుంబాలు చేసిన త్యాగమే నా ప్రయాణానికి పునాది."

సుందర్ పిచాయ్ ఇచ్చిన ఈ నిజాయితీ గల సమాధానం ట్రంప్‌ను ఆశ్చర్యపరిచింది. కొద్దిసేపటి తర్వాత జైశంకర్, "సహకారం బలహీనత కాదు, అది బలం" అని చెప్పి, భారతదేశ గౌరవాన్ని పెంచారు. సభ మొత్తం కరతాళ ధ్వనులతో మార్మోగిపోయింది. రెండో రోజు, ట్రంప్ తన అధికారాన్ని ఉపయోగించి మళ్లీ భారతదేశాన్ని బెదిరించడానికి ప్రయత్నించారు. "భారతదేశం అమెరికా నిబంధనలను ఉల్లంఘిస్తే వాణిజ్య ఆంక్షలను ఎదుర్కోవాల్సి ఉంటుంది. గూగుల్ అమెరికాతోనా లేక భారతదేశంతోనా?" అని సుందర్ పిచాయ్‌ను నేరుగా ప్రశ్నించి మళ్లీ అవమానించడానికి ప్రయత్నించారు.

సుందర్ పిచాయ్ కొద్దిసేపు నిశ్శబ్దంగా ఉన్నారు. ఆ తర్వాత, "నేను ఎల్లప్పుడూ మొదట మానవాళికి సేవ చేస్తాను. అమెరికా నాకు అవకాశాలు ఇచ్చింది, భారతదేశం నాకు మూలాలను ఇచ్చింది. నేను ఒకదాన్ని గౌరవించడానికి మరొకటి ఎంచుకోవాల్సిన అవసరం లేదు. నేను ఏదైనా సృష్టించినప్పుడు, కొత్తదనాన్ని ఆవిష్కరించినప్పుడు, నేను రెండు దేశాలకు సేవ చేస్తాను. నేను అందరికీ సేవ చేస్తాను" అని లోతైన సమాధానం ఇచ్చారు.ఆయన మాటలు, దేశాలు విభజిస్తున్నప్పటికీ మానవత్వం యొక్క ఆవశ్యకతను తెలియజేశాయి. సభ మొత్తం మళ్లీ కరతాళ ధ్వనులతో నిండిపోయింది.

సదస్సు చివరి రోజు, ట్రంప్ తన కోపాన్ని బహిరంగంగా చూపించారు. "భారతదేశం ఈ రాత్రిలోగా అమెరికాకు తన మార్కెట్‌ను పూర్తిగా తెరవాలి. లేకపోతే ఆంక్షలను ఎదుర్కొంటుంది. గూగుల్ అమెరికాతోనా లేక భారతదేశంతోనా అనేది ఇప్పుడే చెప్పాలి" అని తుది హెచ్చరిక చేశారు.

సుందర్ పిచాయ్ నిశ్శబ్దంగా లేచి నిలబడ్డారు. "ఒక దేశం లేదా ఏ వ్యక్తి అయినా బెదిరిస్తే దానికి భయంతో లొంగిపోవడానికి నేను ఇష్టపడను. భయంతో నేను ఎప్పుడూ మూలకు వెళ్ళను, గౌరవానికి మాత్రమే లొంగిపోతాను. ఏ దేశమైనా లొంగిపోవాలని అడిగితే, నేను ఎప్పుడూ లొంగిపోను" అని దృఢంగా అన్నారు. ట్రంప్‌కు ధీటుగా సమాధానం చెప్పిన సుందర్ పిచాయ్ ప్రసంగానికి సభలో ఉన్న అనేక మంది నాయకులు లేచి నిలబడి చప్పట్లు కొట్టారు.ఈ సదస్సు కేవలం వ్యాపార చర్చలు మాత్రమే కాకుండా, మానవత్వం, నాయకత్వం మరియు సూత్రాలకు సంబంధించిన ఒక మలుపుగా మారింది. సుందర్ పిచాయ్ మాటలు, కోట్ల మంది యువతలో ఆత్మవిశ్వాసాన్ని మరియు గర్వాన్ని నింపాయి. ఆయన అధికారానికి తల వంచడానికి నిరాకరించి, తన వినయం, గౌరవం మరియు సత్యం ద్వారా ఒక దేశం యొక్క గౌరవాన్ని నిలబెట్టారు. ఈ సంఘటన, ప్రపంచ చరిత్రలో అధికారం కన్నా సూత్రాలే బలమైనవని గట్టిగా నమోదు చేసింది.

# మెడికల్ అడ్మిషన్లపై కేటీఆర్ స్పందన



**మేకార్తి దినపత్రిక సెప్టెంబర్ ప్రతినిధి**


విద్యార్థులు, వారి తల్లిదండ్రుల సమస్యలను సవివరంగా విన్న కేటీఆర్, వెంటనే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో ఫోన్‌లో మాట్లాడారు.మానవీయ కోణంలో ఆలోచించాలని ప్రభుత్వానికి సూచన.

మెడికల్ ఎంట్రన్స్ పరీక్షలలో అర్హత సాధించినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త స్థానికత జీవో కారణంగా ప్రవేశాలకు అనర్హులుగా మిగిలిపోతున్న తెలంగాణ విద్యార్థుల ఆవేదనపై భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ స్పందించారు. ఈ సమస్యను ఆయన దృష్టికి తీసుకురావడానికి తెలంగాణ భవన్‌కు వచ్చిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కేటీఆర్ సమావేశమయ్యారు. కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం స్థానికతకు సంబంధించి ఒక ఇబ్బందికరమైన జీవోను తీసుకువచ్చిందని విద్యార్థులు కేటీఆర్‌కు తెలిపారు. గతంలో పదవ తరగతి వరకు 7 సంవత్సరాలు ఎక్కడ చదివితే అక్కడే స్థానికులుగా పరిగణించే నిబంధన ఉండేదని, అయితే ఇప్పుడు 9, 10, 11, 12 తరగతులు వరుసగా చదివిన వారికే స్థానికత వర్తిస్తుందని, వారికే మెడికల్ సీట్ల అడ్మిషన్లు దక్కుతాయని కొత్తగా ఇచ్చిన ఆదేశాల వల్ల వందల మంది విద్యార్థులు నష్టపోతున్నారని వారు వివరించారు. పదో తరగతి వరకు తెలంగాణలో చదివిన తర్వాత, అత్యుత్తమ శిక్షణ కోసం ఆంధ్రాతో పాటు అనేక నాన్-తెలుగు రాష్ట్రాలలో కోచింగ్‌లు తీసుకుని నీట్ పరీక్షలకు సన్నద్ధమయ్యారని, ఇప్పుడు ఆ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి అర్హత సాధించినప్పటికీ, ప్రభుత్వం వారిని అనర్హులుగా ప్రకటించి ప్రవేశాలు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో ప్రభుత్వం మొండిగా సుప్రీంకోర్టు వరకు వెళ్ళిందని వారు తెలిపారు.విద్యార్థులు, వారి తల్లిదండ్రుల సమస్యలను సవివరంగా విన్న కేటీఆర్, వెంటనే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో ఫోన్‌లో మాట్లాడారు. ఈ సమస్యను సానుకూలంగా పరిశీలించాలని ఆయన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలో భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీ డా. దాసోజు శ్రవణ్ ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక ప్రతినిధి బృందం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కలుస్తుందని తెలిపారు.

కేటీఆర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పాలసీ పరమైన మార్పులు లేదా స్థానికతకు సంబంధించిన అర్హతలను మార్చినప్పుడు, వాటిని గతానుగతంగా కాకుండా భవిష్యత్తు కోసం ఒక కటాఫ్ డేట్ పెట్టి, రెండు లేదా మూడు సంవత్సరాల సమయం ఇచ్చి అలాంటి నిబంధనలు తీసుకువస్తే బాగుంటుందని సూచించారు. కానీ, విద్యార్థులు అప్పటికే తమ ఇంటర్మీడియట్ కోసం ఇతర ప్రాంతాల్లో చదువుతూ, ప్రిపేర్ అవుతున్న వారిని పరిగణనలోకి తీసుకోకుండా ఇచ్చిన ఆదేశాల వల్లనే ఈ పరిస్థితి నెలకొన్నదని కేటీఆర్ అన్నారు. ఈ అంశంలో మానవతా కోణంలో నిర్ణయం తీసుకోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యపై ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకొని విద్యార్థులకు ఉపశమనం కల్పిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు

# దీపావళికి ముందే రైతుల ఖాతాల్లో

## పీఎం కిసాన్ డబ్బులు



**మేకార్తి దినపత్రిక సెప్టెంబర్ ప్రతినిధి**

రైతులకు పీఎం కిసాన్ సమ్మాన్ నిధి 21వ విడత డబ్బులు దీపావళి పండుగకు ముందే ఖాతాల్లో జమ కావచ్చని సమాచారం.ఈ స్కీమ్ కింద ఏడాదికి రూ.6,000, మూడు వాయిదాల్లో, ప్రతి నాలుగు నెలలకు రూ.2,000 చొప్పున అర్హులైన రైతుల బ్యాంక్ ఖాతాల్లో నేరుగా జమ చేస్తారు. 20వ వాయిదా ఆగస్టు 2న విడుదల అయింది. ఔ21వ విడత సాధారణంగా నవంబర్%-%డిసెంబర్‌లో వచ్చే అవకాశం ఉంది. కానీ రైతులకు ముందుగానే డబ్బులు కేంద్రం జమ చేయనున్నట్టు తెలుస్తోంది.

# ప్రశంస పత్రం అందజేసిన ఎస్పీ



**మేకార్తి దినపత్రిక సెప్టెంబర్ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన రైతు దేవయ్య మానేరు వాగులో చిక్కుకోగా జిల్లా %ఇ=ఖీ% టీంలోని కానిస్టేబుల్ సురేందర్ ధైర్యసాహసంతో తక్షణమే స్పందించి రైతును సురక్షితంగా రక్షించారు ఈసందర్భంగా ఈరోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో కానిస్టేబుల్ సురేందర్‌ను అభినందించి,ఆయన చూపిన కర్తవ్యనిబద్ధత, ప్రజాసేవ భావానికి గుర్తింపుగా ప్రశంస పత్రం అందజేసి "ప్రజల రక్షణ కోసం తమ ప్రాణాలు లెక్కచేయకుండా పనిచేసే పోలీసు సిబ్బంది సమాజానికి ఆదర్శప్రాయులు అని కొనియాడారు

# బచ్చన్నపేటలో పాలసీతలీకరణ కేంద్రం ప్రారంభం

మేకార్తీ దినపత్రిక సెప్టెంబర్
బచ్చన్నపేట ప్రతినిధి కర్రోళ్ల నవజీవన్.

జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలో పాలసీతలీకరణ కేంద్రాన్ని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విజయ డైరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి మరియు మేనేజింగ్ డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, రైతులకు లాభదాయకమైన పాలు మార్కెట్‌కు చేరేలా చేయడమే ఈ కేంద్ర స్థాపన లక్ష్యమని తెలిపారు. పాల ఉత్పత్తిదారులకు సకాలంలో న్యాయమైన ధర లభించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు, డైరీ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల ఉత్పత్తి దారులకు పాల క్యాన్ లను ఎమ్మెల్యే పల్లారాజేశ్వర్ రెడ్డి చేతులమీదుగా పంపిణీ చేయడం జరిగింది. బచ్చన్నపేట మండలంలోని



పాల ఉత్పత్తిదారులకు మేలైన అవకాశాలు అందుబాటులోకి రానున్నాయని అధికారులు తెలిపారు.

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Pri- ted at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com